

# కార్టూనిస్టూ కాలేజీ గర్లూ

నడిమింటి లలిత

గొల్లుమని నవ్వారంతా ఒక్కసారి. శాంతిముఖం మందార పువ్వుకి ప్రతిరూపం దాల్చింది. 'ఎందుకంత నవ్వొస్తోంది?' అంది కోపంగా. 'నవ్వక ఏడవమన్నావా నీ మాటలకి?' అన్నానింకా ఇంకా నవ్వుతూ. 'ఏం? కార్టూనిస్టుకి వుత్తరం రాయడం తప్పా? ఇందులో నవ్వడానికేవుంది?' ఉడికిపోతూ గద్దించింది.

శాంతకి ముక్కుమీద కోపం. 'నవ్వడానికేం లేదూ అనడుగు బాగుంటుంది. కాకపోతే ఏవిటోయ్? రచయితలు, రచయిత్రులు, సినీస్టార్లు ఎక్స్ట్రాలెందరో వుండగా...' 'ఆ ఎక్స్ట్రాల్లో ఒకడి కార్టూనిస్టు కాదా?' మధ్యలోనే అందుకుంది. 'అవును అదీ నిజమేకానీ దొరికి [illegible] నీకీ [illegible] సేవు ఆడది—అప్పడాలకర్ర, మగవాడు, మాడుదెబ్బలు తప్ప మరో ప్రపంచం తెలియని వాడికా వుత్తరం రాసేది?' అన్నాను శాంతనింకా ఎద్దేవా చేస్తూ. 'అవును నాకా కార్టూన్లే నచ్చుతాయి. నేనతనికే వుత్తరం రాస్తాను. రాసి తీరతాను' అంది మొండిగా. 'అయితే సరే కానీ నే చెప్పేను చూడు నీకు జవాబు మాత్రం రాదు' అన్నాను మరిసాల్లేక. 'పందెం కాస్తావా? నేనీ కార్టూనిస్టుకి లెటర్ రాసి రిప్లై తెప్పిస్తే ఏమిస్తావ్?' అంది పంతంగా పిడికిలి బిగించి.

అసలీ వాదనకి ముందు మామధ్య ఒక రకంగా పెద్ద గొడవే జరిగింది. కథలు రాయడం కష్టమా? కార్టూన్లు వెయ్యడం కష్టమా? అని చివరి బెంచీల్లో మొదలైన చర్చ మొదటి బెంచీవరకూ వచ్చిగానీ ఆగలేదు. ఆ వాదోపవాదాలంతటితో అణగారిపోనూ లేదు. క్లాసు రెండు ముక్కలై ఒకటి కార్టూనిస్టునీ, మరొకటి కథకుణ్ణీ సైడ్ చెయ్యడం మొదలైంది. 'ఈ కాలంలో కథలు రాయటం, కవిత్వం చెప్పడం ఏమంత కష్టం? వాటికేమైనా సాంఘిక ప్రయోజనమా పాడా? తెలుగు నాలుగు వాక్యాలు సరిగ్గా రాయగలిగిన ప్రతివాడూ రచయితే. రేప్పొద్దున్న నేనురాస్తాను 'పరిమళ పారిపోయింది' 'గుండెమండిపోయింది' అని. మా చిన్నిగాడూ రాస్తాడు 'చింతపండు తెచ్చి రాచిప్పలో వేసి, పచ్చిమిరప చిదిమి, పుప్పువేసి' అని ఒక పద్యం.' అంటూ చాలఘాటుగా వాదించింది కార్టూనిస్టు తరపున శాంత, వుడ్బి అడ్వొకేట్.

నాకూ ఒళ్లు మండిపోయింది, 'ఈ. అక్కడికి మహాకార్టూన్లే ఏడుస్తున్నాయి గొప్పగాను. మేకల మందలా ఒకడే కార్టూను వేస్తే అందరూ అదే పట్టుకుంటారు. అయితే వీళ్ల ఒరిజినాలిటీ ఏందులోనూ ? ఒకరు పువ్వులచీర వేస్తే మరొకరు గళ్లచీర; ఒకరు 'హుర్రే' అంటే మరొకరు 'అరెరే!' అనీను తప్పితే భావంలో భేదం సున్నాయే.' అన్నాను వూరుకోలేక.

ఇంతలా వాదించినా నాకు మిరియాల దంతగే మిగిలింది. కార్టూనిస్టుని గెలిపించి పుణ్యం కట్టుకుంది శాంత. అది మొదలు ఈ లెటర్ పిచ్చి పట్టుకుంది మాకిద్దరికి. ఆ రోజు సాయంత్రమే కాన్సలేట్ ఇద్దరికీ క్లాస్ లేకపోవడంతో లైబ్రరీలో దూరాం. సీమూలు వెతుక్కుని కూర్చుని కార్టూనిస్టుకి వుత్తరం (లవ్ కాదు) తయారు చేస్తోంది శాంత. నేను మాత్రం 'డోంట్ మేక్ నాయిస్' అన్న బోర్డుకి వెనక్కి తిరిగి కూర్చుని, చేతిలో ఇల్లస్ట్రేటెడ్ వీక్లీలో పెళ్లిబంటలు నాకు వచ్చినట్టు ఊహించుకొని నా సంతోషాన్ని పళ్లిగ్గా పలుకురితో పంచుకోవడం మొదలుపెట్టాను. ఇది వాకల వాట. కాకపోతే లైబ్రరీ కొచ్చింది కుదురుగా కూర్చొని చదవడానికా ? కాకే కాదు. కాకాలంటే ఏ పుమన్ప్ కాలేజ్ స్టూడెంట్ నన్నా అడగొచ్చు. చేతిలో 'రీడర్స్ డైజెస్ట్' పట్టుకొని పక్కనున్నాయి చూసే 'మదరిండియా'లోకి తొంగిచూస్తూ విమర్శించడం మా జన్మహక్కు. అయినా ఆడపిల్లల్ని మాట్లాడొద్దనడమేమిటి ? బుద్ధి తక్కువ.

'ఇదిగో!. ఇది చూడు కొంచెం' అంటూ అంతవరకూ ఖరాబుచేసిన కాగితం నా చేతిలో కుక్కింది శాంత. చదివాను. శ్రీ హరిబాబుగారికి !...నమస్కారం (మస్కాలు కొట్టడం బాగానే వచ్చు పిపిడగారికి.) కార్టూన్లద్వారా మీరు నాకు పరిచయమే. నే నెవరో మీకు తెలుసు (పాఠకురాలిని.) మంచి కార్టూన్లు వేస్తున్నందుకు, వెయ్యగలుగుతున్నందుకు కంగ్రాట్యులేషన్స్. నేననుకున్న ఎన్నో రకాల కార్టూన్లు వేశారు ఒక్కటి తప్ప. అదేమిటో అడగొద్దు. ...చెప్తే ఏం బాగుంటుంది ? నాలా ఎప్పుడాలోచించ కలరో, అవలా ఐడియా మీకు వస్తుందో రాదో చూస్తాను. బహుశ రాదు. సెలవ్... శాంత.'

'ఈ మాత్రం లెటరుకి నలభై నిమిషాలు; ఇరవై పైసలూ వేస్టు ?' అన్నాను నిస్పృహగా. 'వేస్టేమిటి శకున పక్షి !' అంటూ పళ్లు బిగించింది; లేచి నిల్చుని. నేనూ లేచాను. శాంతెక్కడుంటే నేనక్కడుండాలి. నే నెక్కడుంటే అక్కడే శాంత వుండేది. అది రూలు. నడుస్తున్నంతసేపూ దారి కిరువైపులా వుండే మొక్కల ఆకులు తెంపుకుంటూ చాలసేపటిదాకా శాంతని పలికించలేదు. కుంటాడా?' అంది సందేహంగా. 'వచ్చింది గొర్రె. అది నేనేం చెప్తాను ? కానీ సినిమా చిత్రాల్లోలా ఒక మాయాగోళం నాకుంటే బాగుండును' అన్నాను నీరసంగా. క్రింది పెదవి కొరుక్కుంటూ కొంచెంసేపాగి మళ్లీ 'అడ్రసేదివ్వనూ?' అంది. అన్నీ సందేహాలే. 'ఇంటి అడ్రసే ఇయ్యి. ఏం?!' అన్నాను. 'నిజమే. ఇంటడ్రసే ఇస్తాను. గాడిదగుడ్డు ఏముందిందులో' అంది స్థిరంగా. 'విష్ యు సక్సెస్' అన్నాను నవ్వుతూ. 'కట్టిపెట్టవోయ్ నీ ఇన్నింగ్ పెట్టెల్లో' అంటూ ఒక ఇల్లికొట్టి అక్కడికి వాళ్లింటి సందు రావడంతో అటు వెళ్లిపోయింది.



ఏమిటో చాల తీవ్రంగా ఆలోచించేస్తోంది. 'ఏమిటండీ దూర్వాసుల శాంతాదేవి! అంత దీర్ఘంగా ఆలోచించేస్తున్నారు?' అనడిగాను అటు చూశాక. 'కార్టూనిస్టుకి వుత్తరం రాస్తే నేం?' అంది పరధ్యానంగా. చుట్టూతిరిగి మొదటికే వచ్చింది విషయం! 'తప్పేం లేదు నవ్వొస్తుందంతే' అన్నాను తేలిగ్గా. 'ఆ నవ్వుమాత్రం ఎందుకురావాలీ? కానీ...' అంటూంటే ఆపేశాను 'కానీల కాలం పోయిందోయ్ విశాలాక్షీ ! పైసా అను.' అంటూ.

'అబ్బ! కొంచెం సీరియస్‌గా వుండడం నేర్చుకుంటూ నీకు పుణ్యం వుంటుంది. సరిగా చెప్పు. నా వుత్తరం చూసి నవ్వు

ఎవరిదారి వాళ్లు పట్టేశాం. అసలీ విద్యార్థిదశ ఒక వానరదశ. ఇప్పుడు చేసే ఇటువంటి చిన్నచిన్న పెంకెపనులకి తర్వాత అర్థం వెతికితే వచ్చేది నిండు సున్నాయే నేమో! బుర్రలో పుట్టిందేదో ఆచరణలో పెట్టేవరకూ నిద్రపట్టని తోక తక్కువ జాతిది. ఇంటికి వెళ్లినా శాంత వుత్తరమే బుర్రలో తిరుగుతోంది. రాత్రి పుస్తకం తీసినా సాయంత్రం మా మాటలు మరపుకి రాలేదు. ఆఖరికుండబట్టలేక విజయ నడిగాను మెల్లిగా 'కార్టూనిస్టుకి లెటర్ రాస్తే ఎలా వుంటుంది?' అని: 'రాసి చూడ రాదూ? నీకు కొత్తేంకాదుగ'అందది 'పేపర్' ర్లోంచి తలైనా ఎత్తకుండా అతి బద్ధ

నిజం చెప్పాలంటే నా కవిత్వ రీతి పిచ్చి ముదురుపాకంలోనే వుంది. కాని అది కేవలం రచయితలకీ, రచయిత్రులకే పరిమితం అయిపోయింది. నాకు బాగా నచ్చిన కథా రచయితకిగాని, అతి చెత్తగా అనిపించిన కథా రచయితకి గాని నిస్సంకోచంగా పొగడ్తలూ, తెగడ్తల వుత్తరాలు అందించేస్తూంటాను. ఇంట్లో అందరికీ ఈ విషయం తెలుసు. వాళ్లో నేనే నవ్వుకుంటూ అర్థంపర్థం లేకుండా వ్యూహాగానం చేసుకుంటూ మొత్తానికా రాత్రి చదువుకి ఎగనామంపెట్టి పక్క జేరిపోయాను.

వుత్తరం పోస్టుచేసిన మర్నాటి నుంచి శాంతకింకో బెంగ పట్టుకుంది. 'ఇంత కష్టపడి పదిహేనుపైసలు దండగపెట్టి రాశాను గదా! యటలీస్టు వాడది చదవనైనా చదువుతాడంటావా?' అందో శుభదినాన మరుండ బట్టలేక. ఒళ్లుమండిపోయింది నాకు. 'ఉహ్హూ! చదవడు. సిగరెట్ వెలిగించుకుందికి తీసిన అగ్గిపుల్లతో సుతారంగా నీ లెటర్ కాల్చిపారేస్తాడు. సరా!' అన్నాను చిరాగ్గా. కోపంగా జడపట్టు లాగి వెళ్లిపోయింది వాళ్ల క్లాస్‌కి. 'ప్చ్! ఆ పదిహేనుపైసలుంటే హాయిగా వంద చామంతి పువ్వులు కొని పెట్టుకొనేదాన్ని. అనవసరంగా దండగపెట్టాను. ఛ!' అంది మరోనాడు.

నాకు జాలేసింది పాపం. ఎంతైనా ప్రాణస్నేహితురాలు కదా! ఓదార్చాలనిపించింది. 'నీకు జవాబొస్తుంది శాంతా! నే చెప్పేను చూడు. ఎందుకంటావా? ఒకటి ... ఆడపిల్లవి అప్పడాల కర్రల కార్టూన్లు మెచ్చుకున్నావు. రెండు...అక్షరాల ఆడదానివి వుత్తరం రాశావు. ఇంక ముచ్చటగా మూడోది, అతిముఖ్యమైనది ... ఖచ్చితంగా నాలా ఆలోచించడం చేతకాదంటూ సవాల్ చేశావు. అందుకని నిజంగా అతను నిజంగా మొగవాడే అయితే చిర్రెత్తుకొస్తుంది, నీకు జవాబు వచ్చి వాలుతుంది గన్‌షాట్‌గా' అన్నాను. 'ఏమో! ఇదెవర్తి మధ్యన అని చింపిపారేస్తే...' 'వాడి అబ్బకైన తరముగాదు' అన్నాను పాట పాడుతున్నట్టు. 'కాని ఈ వారం హాయిగా చదువుకో. వచ్చేవారం పోస్టుమాన్ కోసం కాపు వెయ్యి.' అని చిన్నగా మందలించాను కూడ పైపైకి.

# కార్టూనిస్టూ...

ఆ తర్వాత కొద్దిరోజులు (ఎన్నో గుర్తులేవు) చాల మామూలుగా నడిచిపోయాయి. టైమయేసరికల్లా సూర్యుడొచ్చేస్తున్నాడు. కాలేజ్‌కి వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడూ కూడా ఇంటి గుమ్మంలో నిల్చుని 'కాలేజ్ ఫర్ వుమెన్ ... కాదు కాదు కాలేజ్ ఫర్ విడోస్' అంటూ మా తెల్ల యూనిఫాం చూచి కొంటె కోణంగి వెక్కిరిస్తూనే వున్నాడు. శంచన్‌గా కిళ్లీ బడ్డీ దగ్గర నిల్చునే రోమియో దిల్‌గా 'చిట్టెమ్మా, చిన్నమ్మా చూడవమ్మా వన్నా...' అంటూ రాగాలాలాపిస్తూనే



వున్నాడు. (ఈ సినీ కవుల ధర్మమా అంటూ ఆడవాళ్లనెలా ఏడిపించడం అన్న సమస్యే లేకపోయిందీ జులాయి వెధవలకి.)

కాని ఒకరోజు మాత్రం ఇంగ్లీష్ క్లాస్‌రూం ముందు వరండాలో నిల్చున్న నా దగ్గరికి, చూసే వాళ్లంతా ఈ పిల్ల కాలు జారి మధ్యలో పడదుగదా అనిపించేటంత దూకుడుగా వరదలా జర్రున వచ్చి చుట్టేసింది శాంత. 'ఏమిటి కథ?' అవడిగాను వులాసంగా. 'వి(క్టి' అంది చెంప ఘెళ్లుమనిపించి. 'ఎందులో' అన్నానయోమయంగా, చుర్రుమంటూన్న చెంప రాసుకుంటూ. 'రిప్లై వచ్చిందోయ్.' అంది రెండో చెంప పుణ్యం కట్టుకొని. సంతోషం వస్తే ఇదే బాధ ఈ అమ్మాయితో. ముందు తన్ని తర్వాత మాట్లాడుతుంది, 'నీ విక్టరీ పాడుగానూ! నన్ని వాళ ప్రాణాలతో వుంచు' అని బతిమాలుకుంటూ క్లాస్ లోపలికి లాక్కెళ్లాను. 'ఇవాళ ఫస్టు సీట్స్ వద్దు' అంటూ ముద్దు ముద్దుగా గునిసింది.

వెనక్కి వెళ్లేలోగా లెక్చరర్ వచ్చేసింది కొంప అంటుకుపోయినట్టు. చచ్చినట్టు ముందరే కూర్చుండిపోయాం. ఆ గంటసేపు మా బాధ చూడాలేగాని, చెప్పతరం కాదు. లెటర్ చూపించాలనే ఆత్రం పట్టలేకపోతోంది శాంత. ఎంత తొందరగా ఆ విషయాలు వింటానా అని కొట్టుకుపోతున్నాను నేను. మా యిద్దరి ప్రాణాలకీ బ్రహ్మరాక్షసిలా తగులుకుందీ లెక్చరర్. గీమంటూ ఆవిడ పాఠం పాడుగానూ! బెల్ కొట్టేసరికల్లా సీట్‌కేదో స్ప్రింగ్ యాక్షనున్నట్టు లేచి నిల్చున్న మమ్మల్ని చూసి కోపంతో దుంపనక్కలా మొహంపెట్టుకు నిష్క్రమించింది విసవిసా. (అప్పట్లో అది గమనించే మూడ్‌లో లేం.)

'ఇప్పుడేమిటి? ప్రాక్టికల్సా?' కంగారుగా అడిగింది శాంత. 'ఆఁ. కెమిస్ట్రీ కూడాను' అన్నాను బెంగగా. 'పోన్లే. ముందు విషయాలు చూడు. వివరణ తర్వాత.' అంది హడావిడిగా కవరు విప్పి. నోట్లో పెట్టుకున్న అన్నం నమలకుండా మింగేసినట్టు ఆదరా బాదరాగా చదివేసి లాబ్ వైపు పరుగెత్తాను. ఇలాటప్పుడే నాకు శాంతంటే అసూయ. రికార్డ్సా, ప్రాక్టికల్సా, దిబ్బా దిరుగుండం తానే దర్జా అయిన గ్రూప్ ఆ అమ్మాయిది, ఎమ్. ఇ. పి. నాదో? ... డబ్బా ఫిజిక్సు, డొక్కు కెమిస్ట్రీ. ఆ పొలటిక్సూ, ఎకనమిక్సూ వంట బట్టక, ఈ దిక్కుమాలిన మాథమేటిక్సంటే ఆశ చావక, ఖర్మం చాలక భరిస్తున్నానీ బోరింగ్ మెషీన్స్ రెండిటినీను. ప్రాక్టికల్స్ చేస్తున్నానన్న మాటేగానీ, ఆలోచనలు మాత్రం కార్టూనిస్టు లెటర్ చుట్టూ గిర గిరా తిరుగుతున్నాయి.

'నువ్వూ కార్టూన్లు వేస్తావా?' అట. ఓయ్ పిచ్చివాడా! తను కార్టూన్లు వేస్తే నీ కార్టూన్లెందుకు చూస్తుంది? అనుకుంటూ, నవ్వుకుంటూ టెస్టు ట్యూబ్‌లో వున్న సొల్యూషన్‌లోకి రెండో చేతిలోవున్న

పిపా వంచానూ ఇదే ఆఖరి టెస్ట్. ప్రెసిపిటేట్ వచ్చేస్తే చూపించి రిపోర్ట్ చేసేయొచ్చు. కానీ...ఏదీ ప్రెసిపిటేటూ ?... చాల తీక్షణంగా కళ్ళు చిట్లించి చూసినా, ఎండలోకీ, నీడలోకీ తెస్తూ టెస్ట్ ట్యూబ్‌ని అష్ట వంకర్లూ తిప్పి చూసినా, గిలకొట్టినా, ... అబ్బే. చిమ్మటలకాయంత నలుసైనా పడలేదు. అంతా క్లియర్ సొల్యూషనే. ఏమైంది చెప్మా! పిలిస్తే పలికే బంగారంలాంటి టెస్ట్ ఇలా తగలడిందేం? అనుకుంటూ అనుమానంగా చేతిలో బాటిల్‌వంక చూసాను. దాని మీది అక్షరాలు చూస్తూనే కళ్ళు చీకట్లు కమ్మేశాయి. నా బుర్రంతేసి అక్షరాలు 'ఎహేహ్హే' అంటూ నవ్వుతున్నాయి. అదీ సంగతి. పొటాషియం ఫెర్రోసైనైడ్ వెయ్యాల్సిన దాంట్లో హైడ్రోక్లోరిక్ యాసిడ్ ఎంతనిపోస్తే వస్తుంది రిజల్టు? దిబ్బ. ఇంతవరకూపడ్డ పాట్లన్నీగోవిందా... గోహ్...విందా... 'కొంపదీశావ్ గదోయ్ కార్టూనిస్టూ' అనుకుంటూ ఆ కోపాన్ని ట్యూబ్‌మీద చూపిస్తూ 'ఫట్'మని టాప్ తేసి కొట్టి డొక్కులో పడేశాను.

రెండోసారి ఒళ్ళు దగ్గర పెట్టుకొని చేశాను. ఏం లాభం ? రిపోర్టిచ్చే వేళకి 'ఇక చేశావ్‌లే వెళ్ళు'. అంటూ గణ గణ మంది బెల్. ఎలాగో ఆ ఒక్కటి పూర్తయిందన్పించి వుసూరుమంటూ ఇవతలకొచ్చాను. అక్కడే స్తంభం దగ్గర నిల్చున్న శాంత నన్ను చూస్తూనే 'ఈ కార్టూనిస్టు వుత్తరం ఎంతపని చేసిందీ తెలుసా?' అంటూ మొదలు పెట్టేసరికి ఇంక ఆగలేక 'ఆ లెటరు పట్టికెళ్ళి మీ అమ్మ కిచ్చేద్దూ కుంపటంటించుకుంటారు. దాని ధర్మమా అని నా ప్రాక్టికలంతా మసైపోయింది. ఛ! ఛ!' అన్నాను విసురుగా. 'అయ్యో పాపం! ఇవాళ తన్నేశాయా? పోన్లెద్దూ బోడివెధవ ప్రాక్టికల్సు. రేపు చేసుకో. ఇటు విందూ !' అంది వుత్సాహంగా.

నా క్కావల్సిన సానుభూతి వచ్చేసిందిగా. ఇంక మామూలుగా అయిపోయి అటు తిరిగాను. 'నిన్న నేను కాలేజ్‌కి వచ్చేక ఆ లెటరిచ్చాడోయ్ డర్టీ పోస్ట్ మాన్. మామూలుగా నా టేబిల్‌మీద పడేయగానే కవరుకి రెండో వైపేదో కన్పించ

# కార్టూనిస్టూ...

డంతో తీక్షణంగా పరిశీలించింది అమ్మ. చక్కగా ఆర్టిస్టిక్‌గా చెక్కాడీ మహానుభావుడు 'హరి' అని. దాంతో ఎవడీహరి? ఏమా కథ ? అనుకుంటూ సుబ్బరంగా విప్పి చదివేసింది. ఇక చూస్కో. సాయంత్రం నే నింటికి వెళ్ళేసరికి ఓ పెద్ద ఫార్సు గుమ్మంలోకి అడుగుపెట్టానోలేదో 'ఓయ్ కాలేజ్ గర్లూ ! కార్టూనిస్టు లెటర్ రాశాడే' అన్నారు నాన్నగారు.

విప్పి చదివారని అర్థం అయిపోయి నా గుండె గుభేలుమంది. వుత్తరాన్ని నా చేతుల్లోపెట్టి అమ్మా, నాన్నగారూ విషయాలు వర్ణించేశారు. 'ప్రియమైన శాంతికి' అబ్బో! నువ్వు ప్రియమేనటేవ్! చవక కాదట' అని నాన్నగారు ... 'నీ చిన్నారి బుర్రలోకి వచ్చిన ఆ నాస్టీ ఐడియా ఏమిటో ?...వుహ్హూఁ ... నాకు తెలీడంలేదు...ఇదెక్కడి నాస్టీలాంగ్వేజీ ?' అంటూ అమ్మ వెక్కిరింతల దీర్ఘాలు.

ఇలాగే వుత్తరంలో ప్రతిమాటా వెక్కిరించి వెక్కిరించి వదిలారనుకో. మామూలుగా ఆ వుత్తరం చదివితే ఎలా వుండునో గానీ...వీళ్ళ వ్యాఖ్యానాలు జత చేసేసరికి ఒళ్ళు మండిపోయింది. తనైనా ఎందుకంత స్టైల్ చెక్కబెట్టడం ? తిన్నగా రాయకూడదూ ? పైగా మహా గొప్పగా నేనమ్మ జవాబు రాస్తున్నానని పైన పేరుకూడ రాసుకోవాలా ? ఆమాత్రం నాకు తెలీదా ? ఏమిటో ఆ కార్టూనిస్టు నేనే నన్నట్టుగా ఎగిరిపోతూన్న శాంత నెలా శాంతపరచాలో అర్థంకాలేదు నాకు. ఒక్క ఘడియ ఆగి 'వెంటనే రిప్లై రాశాన్లే. చూడు పోస్ట్ చేయాలి' అంది కవరు తీసిచ్చి.

ఆతృతగా చదివాను. 'చవకైన హరి బాబుకి! మీ వుత్తరం అందింది. కార్టూన్లు వేసినట్లుగానే వుత్తరం కూడ అంత నాస్టీగా రాస్తారనుకోలేదు. సరదా అన్పించి వెంటనే జవాబు రాస్తున్నాను. కవరుపైన మీరు దిద్దిన మీపేరు ఎంత గందరగోళం చేసిందో, ఎందరు నవ్వుకుంది కుపయోగపడిందో నే నిప్పుడు చెప్పలేను. పోతే దానా దీనా మీకు చెప్ప దల్చుకున్న దేమిటంటే ఈ అనుభవం గుణపాఠంగా తీసు



కుని ఇక ముందునుంచైనా, ఇంకే అభిమానులకైనా వుత్తరాలు రాసేటప్పుడు పైన మీ 'సంతకం చెక్కడం' వుపసంహరించుకుంటే బాగుంటుంది (అని నా నమ్మకం). మన స్నేహాన్ని పురస్కరించుకొని మరొక చిన్న విషయం ... కొంచెం పెద్దమనిషి తరహాగా లెటర్స్ రాయడం నేర్చుకుంటే ఇంకా మీ అభిమానుల సంఖ్య పెరుగుతుందనుకుంటున్నాను. బెడ్డవేసి లోతు కనుక్కునే రకం మనుషులుంటారు చూడండీ! వాళ్ళముందు మీరిలా 'లుఢుంగు'మని తేలిపోవడం బాగుంటుందనుకోను. ఒక స్నేహితురాలిగా ... డియర్ కార్టూనిస్టూ! ఇదే నా రిక్వెస్టు. సెలవ్ ... శాంత.'

వుత్తరం పూర్తి చేసేసరికి నా పళ్ళు జివ్వుమన్నాయి. 'ఇది పోస్ట్ చేస్తావా ?' అనడిగాను పిరికిగా. 'మహర్జాజా బిడ్డలాగ. 'ఏం? ఎలావుంది?' అంది నిర్లక్ష్యంగా. 'ఎలావుందని చెప్పను ? మోతాదు మించిపోయిన మిరియాలచారులా వుంది. కానీలే ... కార్టూనిస్టుకి ఔషధంలా పనికొస్తుందేమో!' అన్నాను మెల్లిగానే. అప్పటికప్పుడే నా ఎదురుగానే కాలేజ్ పోస్ట్‌బాక్స్‌లో వేసింది. ఆ తర్వాత అడిగింది తాపీగా 'దీనికెలాటి రిప్లై వస్తుందంటావే? అసలు వస్తుందా?' అని. ఏం చెప్పాలో తెలీక స్టైల్‌గా బుర గోక్కుని 'రిజల్ట్ ఈజ్ ఎవైటెడ్' అన్నాను.

కాని ఎన్నోరోజులు ఎదురుచూడవలసిన అవసరంలేకుండానే వచ్చింది వుత్తరం. ఇలా

అలా కొద్దు వెర్రి మిరపకాయ కారంలా నసా ళాని కంటుకుపోయేట్టు వుంది (అనుకున్నాడా కార్టూనిస్టు)—ఆ సమయానికి నేనూ అక్కడే వున్నాను. ఎప్పటిలాగే మామూలుగా ఆరోజు సాయంత్రం శాంత దగ్గర కెళ్ళాను. డాబామీద కూర్చుని ఏవేవో విశేషాలు చెప్తూ హఠాత్తుగా 'అన్నట్టు మరి కార్టూనిస్టేమీ మాట్లాడ లేదు సుమా?' అంది నవ్వుతూ. 'బాగా కోపం వచ్చుంటుంది పాపం!' అన్నాన్నేను— 'పోన్లే కాని ఈ తప్పు మరోసారిపట్ల చెయ్యకుండా వుంటే చాలు లేకపోతే అనవసరంగా తేలికై పోతాడేమో.' అంది జాలిగా. సరిగ్గా అప్పుడే పోస్ట్‌మాన్ వచ్చి ఆగడంతో 'కార్టూనిస్టు చల్లగుండా! వెళ్ళి అందుకో' అన్నాను వుత్సాహంగా. చర్రున క్రిందికి వెళ్ళిపోతూ 'చల్లగుండా? చల్లకుండా?' అంది ఖుషీగా. తాపీగా చాప తెచ్చుకు వేసుకుని తీరిగ్గా 'చదువు' అంటూ పక్కనకూర్చుంది, నేను చదివే విషయాల్ని కామెంట్ చేస్తూ. 'ప్రియమైన శాంతికి!...' 'ఇంకా ప్రియంగానే వున్నానా బాబూ!' 'ఇలా సంబోధించడం చదువుకున్నవాళ్ళ లక్షణం. మా స్నేహితులకిగాని, చెల్లికిగాని, భార్యకిగాని, వుత్తరం రాసేటప్పుడిలాగే సంబోధిస్తాను నేను. 'మరోలా సంబోధించడం రాకపోతే ఏం చేస్తారు పాపం?' 'పోన్లెద్దూ! ఎలా సంబోధిస్తేనేం?' అన్నాన్నేను చిరాగ్గా వుత్తరం చదవడం ఆపేసి. 'అప్పుడే మానేస్తావేం? చదువూ?' అంది గట్టిగా. 'నావుత్తరం నాస్టీగా వుందన్నావు. వాటెమీన్ మైండెడ్ గర్ల్ యు ఆర్!' 'అయ్య బాబోయ్! థేంజిట్ ఇంటు ఎక్స్పెక్టేన్.' అంటూ కిలారుమని నవ్వి 'గ్రామర్లో ఎన్నిమార్కు లొచ్చాయో అడగనా?' అంది పెంకెగా. ఆ తర్వాత వాక్యం చూస్తూనే నాకు హుషారెక్కింది. 'పెళ్ళయిందా? గాడ్ బ్లెస్ యువర్ పూర్ హస్బెండ్' 'థాంక్యూ!' అంది. ఆ తర్వాత చాలా తొందరగా చదివేశాను. 'నా విలువ నాకు తెలుసు. నువ్వు చవకన్నంత మూర్ఖాన అయిపోను. స్నేహితుడిగా చిన్న సలహా విను. అడక్కుండా పెట్టకుండా ఇలా వుచిత సలహాలివ్వడం అలవాటు తగ్గించుకుంటే నువ్వో నలుగుర్లో భేష్ అనిపించుకుంటావు. ముందు నా కార్టూన్లు బాగున్నాయంటూ తర్వాత నాస్టీగా వున్నాయంటున్నావా? ఆడదాని వన్పించుకున్నావు. నీ వుత్తరానికి తిరిగి జవాబు రాయాలనిపించలేదు. వూరుకోవాలనీ అనిపించలేదు. అందుకే ఈ ఆఖరి బదులు...' చదివేసి కాగితం మడిచాను, శాంతముఖం చూస్తూ.

చెవుల దగ్గర్నించి ముఖం అంతా ఎర్రగా అయిపోయింది కోపంతో. నీరెండలో పక్కనాటుగా ఆ ముక్కు, మూతి తమాషాగా అందం చిందాయి 'ఏమిటోయ్ ఈ కార్టూనిస్టు రోషం? ఆడది ఆడదన్పించుకోడంలో వింతేముంది? ఎవరిలా వాళ్ళుండక ఎదటి వాళ్ళలా వుంటారా? ఆడపిల్లలా అతగాడు వుడుక్కున్నాడు కదా అని నువ్వూ మొగవాడిలా బుద్ధి లేకుండా వుండమనా? ఛ! ఇంతమాత్రం వుత్తరాన్ని తేలిగ్గా తీసుకోలేక పోయాడీకార్టూనిస్టు. లెటర్ నాస్టీగా వుందని ఏ సందర్భంలో రాశానో, అసలెందుకు రాశానో బుర్ర లేదూ? మహా గొప్ప పరిచయం వున్నట్టు అతి చనువుగా 'నీ చిన్నారి బుర్రలో కొచ్చిన ఆ నాస్టీ ఐడియా ఏమిటో...' అని రాశాడు కదా! ఏమనుకొని రాశాడు? అదే అర్థంలో నా వుత్తరం చదువుకుంటే ఎందుకంత కోపం రావాలి? అన్నాడెప్పుడో పడ్డాడప్పుడే పడేశక్తి లేనప్పుడు అనడం మానుకోవాలంటే.' మహా వుగ్రంగా [illegible] చిట్టి చెంపలూ [illegible] శాంత కళ్ళు పెద్దవి చేసుకొని.

తేలిగ్గా నవ్వేశాను. 'నువ్వెందుకంత ఇరిటేట్ అయిపోతావూ? ఏ మనిషి నెలా వంచడమో తెలీక వుక్రోషంతో చేతికొచ్చింది రాసి పడేసాడు పాపం! కాని నేను ఆ కార్టూనిస్టునైతే ఎలా రాసేదాన్ని తెలుసా?' అన్నాను నా ధోరణిలో. మాట్లాడకుండా తీక్షణంగా చూసింది. 'కారు చవకై పోయిన (ఒకప్పటి) ప్రియమైన శాంతీ! అందుకో నా ఈ దీవనలు (?) ఇలా వుత్తరాల్లో వాడే 'ప్రియా'నికి, మామూలు ధర వరల విషయంలో వాడే 'ప్రియా'నికి తేడా తెలీనంత చిన్న మనసు నీదని అనుకోలేక...' 'చాలింక ఆపు' అంటూ నా నోరు మూసేసి 'నువ్వు కార్టూనిస్టు కాకపోవడం నా అదృష్టం' అంది తేలిగ్గా నవ్వి.

ఆ ముఖంలో వికాసం చూశాక నా ప్రాణం హాయన్పించింది. 'అయితే ఈసారి రిప్లై ఎలా వుంటుంది? కషాయంలాగా?' అన్నాను వుత్సాహంగా. 'ఇంకా రిప్లై ఇస్తానా? బుద్ధొచ్చింది. మరెప్పుడూ ఇలాంటి నాస్టీపని చెయ్యను' అంటూ గట్టిగా లెంపలు వాయించుకుంది. ఆ పోజు చూస్తుంటే నాకు నవ్వు ఆగలేదు. కార్టూనిస్టు, కాలేజీగర్లు ... ఇద్దరికిద్దరే. ●

